ప్రజాశక్తి

ఆదివారం 05 అక్టోబర్ 2025 పేజీలు 8

కర్నూలు

నంద్యాల

ఆటో డ్రైవర్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం కింద రూ.20.24 కోట్లు పంపిణీ : కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర డాక్టర్ ఎ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ, జిల్లాలో అర్హులైన 13,495 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు 'ఆటో డ్రైవర్ సేవలో'పథకం కింద ఆర్థిక సాయంగా రూ.20.24 కోట్లు నేరుగా వారి ఖాతాలలోకి జమ చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు. విజయవాడ నుండి 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.15 వేలు

మిగతా 3లో

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే : మంత్రి బీసీ బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజా సంక్షేమమే లక్ష్యమని, ఆటో డ్రైవర్లకు రూ. 15 వేలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదేనని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి జెండా ఊపి ర్యాలీని మంత్రి ప్రారంభించారు. మంత్రి ఆటో కార్మికుల చొక్కా

మిగతా 3లో



ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

నేడు బనగానపల్లె మార్కెట్ యార్డ్ పాలక మండలి ప్రమాణ స్వీకారం

వార్త 4పేజీ

అహోబిలేసున్ని దర్శించుకున్న ప్రముఖ సినీ దర్శకులు

వార్త 4పేజీ

ఆటో డ్రైవర్లు ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

- నంద్యాల జిల్లాలో 10,006 మందికి రూ.15.90 కోట్లు : కలెక్టర్ జి.రాజకుమారి

వార్త 3పేజీ

మంత్రికి స్వామిఅమ్మవార్ల జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ సిబ్బంది

శ్రీశైలం దేవస్థానానికి మినీ బస్సు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం విజయవాడకు చెందిన సూర్య కన్స్ట్రక్షన్ కంపెనీ వారు రూ. 23 లక్షల విలువ చేసే 25 సీట్ల సామర్థ్యం గల మినీ బస్సును విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ఐటి శాఖామంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తాళాలను దేవస్థాన అధికారులకు శనివారం అప్పగించారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపికను దేవస్థానం సిబ్బంది మంత్రికి అందజేసింది. కార్యక్రమములో సూర్య కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావుతోపాటు 20 సూత్రాల కమిటీ మాజీ ఛైర్మన్ వై. సాయిబాబు, శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. వెంకటేశ్వరరావు, సూపరిటెండెంట్ ఆర్. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఇద్దరికీ కోయిలకుంట్ల మార్కెట్ యార్డులో డైరెక్టర్లుగా బనగానపల్లెలో ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకులు మంద విజయ్ కుమార్, కోటపాడు గ్రామానికి చెందిన కల్లూరి సూర్యనారాయణ భార్య కల్లూరి రాజేశ్వరిలు కోయిలకుంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపిక చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన కొలిమిగుండ్ల మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

యువతా మేలుకో..

నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు మండలంలోని దామగట్ల, బ్రాహ్మణకొట్కూర్, బొల్లవరం, నందికొట్కూరులో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో 'యువతా మేలుకో – ఎయిడ్స్, డ్రగ్స్'పై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. సమగ్ర ఆరోగ్య ప్రచార రథాన్ని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శారదా బాయి ప్రారంభించి మాట్లాడారు. 'యువతా మేలుకో – అవగాహన పెంచుకో' అనే నినాదంతో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా హెచ్ఐవి, డ్రగ్స్, సుఖ వ్యాధులు, పునరుత్పత్తి భాగాల వ్యాధులు, చికిత్స విధానాలు, తదితర వాటిపై ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించారు. ఎపి సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీహైదర్ మాట్లాడుతూ హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 15 రోజులు ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ప్రతినిధి బజ్జమ్మ, కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్స్ సాలమ్మ, సరిత, లలిత కుమారి, సరోజ దేవి, పిఎంకె రెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన, స్కావెంజర్లకు..

పెండింగ్ వేతనాలివ్వాలి : సిఐటియు

ఆత్మకూర్ - ఆత్మకూర్

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన, స్కావెంజర్స్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ. యేసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు కోరారు. పట్టణంలోని ఎంఇఒ కార్యాలయం దగ్గర మధ్యాహ్న భోజన, స్కావెంటర్స్‌లు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి అధికారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన, స్కావెంజర్‌లపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యం ఈ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు. కానీ పనిచేసే కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ. 10 వేల వేతనం ఇవ్వాలన్నారు.

ఎంఇఒ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న యేసురత్నం

కార్మికులకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెలవులు, మేటర్నిటీ లీవ్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ధర్నాలో సిఐటియు నాయకులు సురేంద్ర, ఇస్మాయిల్, మధ్యాహ్న భోజన, స్కావెంజర్స్ కార్మికులు ప్రభావతి, బేగంబీ, శంషాద్‌బీ, మేరమ్మ, శారదమ్మ, మల్లమ్మ, మరియమ్మ, రత్నమ్మ, నాగమ్మ, బాయ్ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌కు నాణ్యమైన రోడ్డు వేయండి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డును నాణ్యవంతంగా నిర్మించాలని ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గుంజలపాడు వెళ్లే దారిలో వీరభద్ర ఫంక్షన్ హాల్ పక్కనుంచి రైల్వే స్టేషన్‌కు ఉన్న దారిని సీసీ రోడ్డు లేదా బీటీ రోడ్డుగా మార్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ దారి మట్టి రోడ్డు కావడంతో వర్షాకాలం బురద మయంగా మారుతుందని, గుంతల్లో వర్షపు నీళ్లు నిలిచి నడవడానికి, ఆటోల్లో వెళ్లాలన్నా, మోటార్ సైకిళ్లపై వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రయాణీకులు వాపోతున్నారు. గుంజలపాడు గ్రామం నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లాలంటే ఆటో వాళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పూడ్చి ప్రయాణానికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఈ రోడ్డుపై మోటారు సైకిళ్లతో వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పనుల నిమిత్తం రోజు రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణీకులు నాగేష్, వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

బురద మయంగా ఉన్న రైల్వే స్టేషన్‌కి వెళ్లే దారి

సంక్షేమ రాజ్యం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షులు కంచర్ల మనోహర్ చౌదరి, మండలాధ్యక్షుడు ఉమ్మడి నాగ కృష్ణారెడ్డిలు అన్నారు. నారాయణపురం గ్రామంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. జిఎస్టి తగ్గింపుతో బడుగు బలహీన వర్గాలకు లాభదాయకంగా ఉందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా ఉచిత బస్సు పథకం ద్వారా ప్రతిరోజు కోట్లాది రూపాయలు మహిళలు సేవింగ్స్ చేసుకుంటున్నారని తెలిపారు. మహిళలు, విద్యార్థులు, కార్మికులు, రైతన్నలు లబ్ధి పొందాలంటే కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి

సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నారాయణపురం టిడిపి నాయకులు నడిపినేని కృష్ణుడు, చంద్రయ్య గౌడ్, ఆమ్రోస్, జనసేన నాయకులు శేఖర్, వెంకటసుబ్బయ్య గౌడు, ఖాదర్ బాషా, లింగారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు మొత్తాన్ని.. ట్రూ డౌన్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ తుది నిర్ణయం ప్రకారం రు.923 కోట్లు మాత్రమే కాకుండా 2024–25 కాలానికి అక్రమంగా వసూలు చేసిన మొత్తం ట్రూ అప్ ఛార్జీలు రూ.2758 కోట్లు వినియోగదారులకు వాపసు (ట్రూ డౌన్) చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ. రణధీర్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కార్యదర్శి పి. సుధాకర్, అకౌంటు సభ్యులు డి. రామ్ నాయక్, ఎ. సురేంద్ర, ఎన్. వీరన్నలతో కలిసి ఆయన మాట్లాడారు. 2024–25కు సంబంధించి రూ. 923 కోట్ల ట్రూ డౌన్ ద్వారా, ఇప్పుడు వినియోగించుకుంటున్న విద్యుత్‌పై యూనిట్‌కు 13 పైసలు చొప్పున సంవత్సర కాలంలో తిరిగి వినియోగదారులకు చెల్లించాలని నియంత్రణ మండలి ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు వసూలు చేస్తున్న 40 పైసలు వెంటనే ఆపేసి కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - పాములపాడు

చిత్తూరు జిల్లా పెద్దగుప్ప మండలం దేవలంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి అంకన్న, మండల కో–ఆప్షన్ మెంబర్ సయ్యద్, ముర్తుజా అలీ, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎస్ఎండి రఫీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సేవా భారతి కేంద్రం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యం ద్వారా ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు కల్పించి స్వేచ్ఛ స్వాతంత్రాలు వచ్చేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. అటువంటి మహానుభావుడి విగ్రహాలను 12ఏళ్లుగా కుల అహంకారంతో, దౌర్జన్యంగా కొందరు దుర్మార్గులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇతర రాష్ట్రాలలో పగలగొట్టడం నిప్పు పెట్టడం హేయమైన చర్య అన్నారు. భారత రాజ్యాంగంలోని లౌకిక, ప్రజాస్వామ్య పదాలను తొలగించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బనగానపల్లె రూరల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షపడేలా చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కేడం సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆయన మాట్లాడుతూ... ఇలాంటి సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని ఎడల దళితుల సత్తా ఏమిటో భవిష్యత్‌లో చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి పసుపల బాల మద్దయ్య, మాల మహానాడు కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు కంబయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిన్న రాయుడు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)
గారి కోర్టు, నంద్యాల
ఓ.యస్. నెం. 33 / 2025

బొమ్మిరెడ్డి అశోక్ రెడ్డి ... వాది
వర్సెస్
మాడెం రాజ శేఖర్ రెడ్డి ... ప్రతివాది

ప్రతి వాది చిరునామా:
మాడెం రాజ శేఖర్ రెడ్డి, తండ్రి: తిరుమల రెడ్డి, ఇంటి నెం. 1/57, పెద్ద కొట్టాల గ్రామం, నంద్యాల మండలం, నంద్యాల జిల్లా. సెల్ నెం. 91779 99073
... ప్రతివాది

ప్రతి వాదికి దావా సమన్లు

పై దావాలో వాది, ప్రతి వాది అయిన మీ వద్ద నుండి దావా మొత్తము రాగోరి కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నాడు. సదరు కేసులో మీకు దావా సమన్లు ఎన్ని మార్లు పంపిన మీకు ముట్టనందున పై కోర్టు వారు పై కేసులో మీ హాజరు నిమిత్తం 13–10–2025 వ తేదీన వాయిదావున్నది. కావున ఈ దావా గురించి, మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 13–10–2025 వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకోనవచ్చును లేనంతట, పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ: 13-10-2025

అడ్డగాళ్ళ వెంకటేశ్వర్లు,
వాదిపరం అడ్వకేట్,
నంద్యాల జిల్లా.
సెల్ నెం. 9440290132.

చెన్నకేశవరెడ్డికి వైసిపి నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నందవరం : వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి మండలం వైసిపి నాయకులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. చెన్నకేశవరెడ్డిని కలిసిన వారిలో వి. రాజేష్ శెట్టి, కె నాగప్ప, షేక్ అహ్మద్, పి. ఈరన్న శెట్టి, రంగరెడ్డి, ఈరన్న, కె.రాముడు, కాకి అదేన్న పాల్గొన్నారు.

అండర్ ఆర్డర్ 38 రూల్ 5 నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)
గారి కోర్టు, నంద్యాల
I.A. No. 121 / 2025 IN O.S. No. 33 / 2025

బొమ్మిరెడ్డి అశోక్ రెడ్డి ... పిటిషనర్ / వాది
వర్సెస్
మాడెం రాజ శేఖర్ రెడ్డి ... రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతి వాది చిరునామా :
మాడెం రాజ శేఖర్ రెడ్డి, తండ్రి: తిరుమల రెడ్డి,
ఇంటి నెం. 1/57, పెద్ద కొట్టాల గ్రామం, నంద్యాల మండలం,
నంద్యాల జిల్లా. సెల్ నెం. 91779 99073

పై దావాలో పిటిషనర్ తనకు రావలసిన దావా మొత్తం రాబట్టుకోనుటకు పై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాతో పాటు మీ తాల్కు క్రింది షెడ్యూల్ దాఖల ఆస్థులను జప్తి కోరి పై అర్జీదాఖలు చేసివున్నాడు. అందులో మీకు జప్తి నోటీసులు ఎన్ని మార్లు పంపిన మీరు తీసుకోనందున పై కోర్టు వారు పై అర్జీలో మీ హాజరు కొరకై 13-10-2025 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. పై అర్జీ సంబంధించి, మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 13-10-2025 వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకోవనలేను. లేనియెడల పై అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడును.

షెడ్యూలు :

అయిటం నెం.1
కర్నూలు జిల్లా (ఇంతకముందు), ప్రస్తుతము నంద్యాల జిల్లా, నంద్యాల సబ్–రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మండలం, అయ్యలూరు గ్రామం పోన్నాపురం గ్రామా పంచాయతి పరిదిలో గల భూమి వివరము:
సర్వే నెం. 1100/A2 పైకి విస్తీర్ణం: య.0–11 సెంట్లు
సర్వే నెం. 1106 పైకి విస్తీర్ణం: య.2–02 సెంట్లు
మొత్తము విస్తీర్ణం: య.2–13 సెంట్లు
హద్దులు :
తూర్పు : మాడెం విజయ భాస్కర్ రెడ్డి కి చెందిన ఆస్థి (డి–షెడ్యూల్), పడమర : మాడెం చంద్రశేఖర్ రెడ్డి కి చెందిన ఆస్థి (బి–షెడ్యూల్), ఉత్తరం : పద్మలత & అవుకు చంద్రశేఖర్ లకు చెందినా ఆస్థి (ఇ–షెడ్యూల్), దక్షిణం : జాయింట్ రోడ్, బావి మరియు ఖాళి భూమి **మార్కెట్ విలువ : రూ. 5,00,000/-**

అయిటం నెం.2
కర్నూలు జిల్లా (ఇంతకముందు), ప్రస్తుతము నంద్యాల జిల్లా, నంద్యాల సబ్–రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మండలం, కొట్టాల గ్రామ పంచాయతి పరిదిలో గల ఇంటి వివరము:
డోర్ నెం. 1–57, సర్వే నెం. 228,
మొత్తం విస్తీర్ణం: 184.25 చ.గజాలు
హద్దులు :
తూర్పు : రస్తా, పడమర : గండా బాలి రెడ్డి మరియు బోరెడ్డి మహేశ్వర రెడ్డి యిల్లు, ఉత్తరం : బోరెడ్డి నడిపి ఈశ్వర గారి స్థలం, దక్షిణం : మాడెం బాలమ్మ చెందిన ఆస్థి (ఎ–షెడ్యూల్ ఆస్థి) **మార్కెట్ విలువ : రూ. 15,00,000/-**

అయిటం నెం.3
కర్నూలు జిల్లా (ఇంతకముందు), ప్రస్తుతము నంద్యాల జిల్లా, నంద్యాల సబ్–రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మండలం, కొట్టాల గ్రామ పంచాయతి పరిదిలో గల ఇంటి వివరము:
డోర్ నెం. 1–57A, సర్వే నెం. 228,
మొత్తం విస్తీర్ణం: 136 చ.గజాలు
హద్దులు :
తూర్పు : నరాల రామ లక్ష్మీ దేవి భూమి
పడమర : రాజ శేఖర్ రెడ్డి ఆస్థి (6వ అయిటం భూమి)
ఉత్తరం : విజయ భాస్కర్ రెడ్డి ఆస్థి (డి–షెడ్యూల్ భూమి)
దక్షిణం : చంద్ర శేఖర్ రెడ్డి కి చెందిన ఆస్థి (బి–షెడ్యూల్ ఆస్థి)
మార్కెట్ విలువ : రూ. 15,00,000/-

అయిటం నెం.4
కర్నూలు జిల్లా (ఇంతకముందు), ప్రస్తుతము నంద్యాల జిల్లా, నంద్యాల సబ్–రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మండలం, కొత్తపల్లె గ్రామా పంచాయతి పరిదిలో గల భూమి వివరము:
సర్వే నెం. 2373/2 పైకి, విస్తీర్ణం: య.0–40 సెంట్లు
హద్దులు :
తూర్పు : నంద్యాల సాయిబుల భూమి
పడమర : శ్రీనివాసులు గారి భూమి
ఉత్తరం: మాడెం విజయభాస్కర్‌రెడ్డి భూమి(డి–షెడ్యూల్ భూమి)
దక్షిణం : మాడెం చంద్రశేఖర్ రెడ్డి భూమి (బి–షెడ్యూల్ భూమి)
మార్కెట్ విలువ : రూ. 5,00,000/-

అయిటం నెం.5
కర్నూలు జిల్లా (ఇంతకముందు), ప్రస్తుతము నంద్యాల జిల్లా, నంద్యాల సబ్–రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మునిసిపల్ లిమిట్స్ నంద్యాల గ్రామం, నంద్యాల మండలం పరిదిలో గల భూమి వివరము:
సర్వే నెం. 2372/3 పైకి, విస్తీర్ణం: య.0–06 సెంట్లు
హద్దులు :
తూర్పు : మాడెం విజయ భాస్కర్ రెడ్డి భూమి (డి–షెడ్యూల్ భూమి), పడమర : మాడెం చంద్రశేఖర్ రెడ్డి భూమి (బి–షెడ్యూల్ భూమి), ఉత్తరం : నంద్యాల– మహానంది రోడ్డు
దక్షిణం : కొప్పుల శివ నాగి రెడ్డి గారి భూమి
మార్కెట్ విలువ : రూ. 5,00,000/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ: 13-10-2025

అడ్డగాళ్ళ వెంకటేశ్వర్లు,
వాదిపరం అడ్వకేట్, నంద్యాల జిల్లా.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

ఆటో డ్రైవర్లు ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

- నంద్యాల జిల్లాలో 10,006 మందికి రూ.15.90 కోట్లు : కలెక్టర్ జి.రాజకుమారి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్వశక్తితో జీవనం సాగించే ఆటో డ్రైవర్లు ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కాపాడుకుంటూ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేలు నగదు నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు జాబితాలో లేకపోతే వారిని చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అనుసంధాన సమస్యల కారణంగా కొందరు అనర్హులుగా తేలిన అవకాశం ఉందని, వార్డు గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించి సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విజయవాడలోని సింగ్‌నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రారంభించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వయంగా ఆటోలో టౌన్ హాల్ వరకు ప్రయాణించి ఆటో డ్రైవర్లతో మమేకమయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉప రవాణా అధికారి శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, డిఎల్‌డిఒ శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి.. చొప్పున ఆర్థిక సాయంగా రూ.436 కోట్ల ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తిలకించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఆటో ఫిట్నెస్ కోసం, ఆటో రిపేర్ల కోసం, ఇన్సూరెన్స్ కోసం ఏడాదికి రూ.15 వేలు ఇస్తుందన్నారు. ఆటో డ్రైవర్ సేవలో 'పథకం ద్వారా కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు రూ.20.24 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేశామన్నారు. సొంత ఆటో ఉండడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు తదితర అర్హతలు ఉంటే ఈ పథకం కింద లబ్ధి చేకూరుతుందన్నారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం - అభివద్ధి లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఉన్న పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి అన్నారు. అందులో భాగంగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిటిసి.శాంత కుమారి, జెడ్పిసిఇఒ నాసరరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్, బొందిల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజా సంక్షేమమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి.. ధరించి ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లతో కలిసి ఆటో నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో బనగానపల్లె నియోజకవర్గంలో 1170 మంది లబ్ధిదారులకు రూ.కోటి 75 లక్షల 50 వేలు మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ ఖాతాలో ప్రతి సంవత్సరం రూ.15 వేలు జమ చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్లకు సంవత్సరానికి రూ.435.35 కోట్లు డ్రైవర్ల ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. వైసిపి పాలనలో పంచాయతీరాజ్ శాఖ నిర్వీర్యం అయిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన పంచాయితీలకు పూర్వవైభవం తీసుకొస్తున్నామని తెలిపారు.

ఆటో డ్రైవర్లతో ర్యాలీలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

కార్యక్రమంలో ఆర్‌టిఓ తిరుమల నాయుడు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాంభూపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రెడ్డి, డిఎల్‌పిఓ నరసింహారెడ్డి, ఎంపిడిఓ బాల ఆంజనేయులు, తహశీల్దారు నారాయణరెడ్డి, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, ఆటో డ్రైవర్లు, అధికారులు పాల్గొన్నారు.

21వ బ్లాక్ ప్రధాన కాలువను టిజిపి చైర్మన్ పరిశీలన

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని 21వ బ్లాక్ ప్రధాన కాలువ వద్ద సీసీ లైనింగ్ దెబ్బతిని కాలువ కట్టకు ప్రమాదం పొంచి ఉండడంతో రైతుల విజ్ఞప్తి మేరకు తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి, తెలుగు గంగ అధికారులు శనివారం పరిశీలించారు. ప్రస్తుతం తెలుగు గంగ ప్రధాన కాలువకు నీరు అధికంగా ప్రవహిస్తుండడం, ప్రధాన కాలువ లైనింగ్ దెబ్బతినడం, కాలువ కట్ట అధిక నీటి కోతకు గురయితే రైతులు ఏ మేరకు నష్టపోతారన్న వివరాలను స్థానిక రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఏ మేరకు వర్క్ ఎస్టిమేషన్ చేయాలో పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని టీజీపీ చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టిజిపి అధికారులు, రైతులు, స్థానిక నీటి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

టపాసుల అంగళ్లకు సింగిల్ విండో ద్వారా అనుమతులు

- జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో టపాసుల విక్రయశాలల ఏర్పాటు కోసం ఈ సంవత్సరం సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు మంజూరు చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాత్కాలిక టపాసు విక్రయశాలల ఏర్పాటుపై సంబంధిత శాఖాధికారులు, వ్యాపారులతో జెసి సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సంవత్సరం నుంచి ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతులను ఒకే చోట సింగిల్ విండో వ్యవస్థ ద్వారా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తాత్కాలిక లైసెన్స్ పొందదలచిన వ్యాపారులు దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోపు సంబంధిత రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు సమర్పించుకోవాలని సూచించారు. ఈ నెల 18వ తేదీలోగా అనుమతులు జారీ చేస్తామన్నారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, డోన్ ఆర్డీవో నరసింహులు, అధికారులు పాల్గొన్నారు.

త్రీటౌన్ సిఐ నుండి రక్షణ కల్పించండి

- స్టేషన్ ఎదుట బాధిత మహిళలు ఆవేదన

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : నంద్యాల అర్బన్ 3వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ నుండి తనకు రక్షణ కల్పించాలని బాధిత మహిళలు నాగేశ్వరి భాయ్, నాగమ్మలు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట బాధిత మహిళలు మాట్లాడుతూ సిఐ తమ పట్ల అసభ్య కరంగా ప్రవర్తించారని ఆరోపించారు. దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఫోన్ లో అశ్లీలంగా దుర్భాషలాడుతూ, న్యూడ్ కాల్స్ చేయాలంటూ ఒత్తిడి తెచ్చాడని వాపోయారు. తప్పు చేసిన అధికారికి డిపార్టుమెంటు మొత్తం సహకరిస్తూ ఆయనను వెనకేసుకు వస్తున్నారని, తనకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ నేరుగా హెూం మంత్రిని కలిసి చెప్పుకుంటానని తెలిపారు.

గాంధీ జయంతి రోజు మద్యం, మాంసం విక్రయాలు సిగ్గుచేటు

- ఎంపీపీ ఆర్థర్ సైమన్

ప్రజాశక్తి - గోస్పాడు : గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం విక్రయాలు బహిరంగంగానే జరగటం సిగ్గుచేటని ఎంపీపీ ఆర్థర్ సైమన్ అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో షేక్ అమానుల్లా ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో కీలక పాత్ర పోషించిన గాంధీజీ పుట్టినరోజున హింసను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఉల్లంఘించడం దారుణమన్నారు. మాంసాన్ని, మద్యపానాన్ని బహిరంగంగానే విక్రయించడం సర్వ సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. అనంతరం మండల అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికను వివరించారు. అగ్రికల్చర్ అధికారిణి స్వప్నికా రెడ్డి మాట్లాడుతూ మండలంలోని కౌలు రైతులు గుర్తింపు కార్డులను తీసుకోవాలన్నారు. క్రిష్ణాపురం సర్పంచి యేర్వ కోటిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కౌలు రైతులు ప్రభుత్వ సాయాన్ని పొందే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. యూరియా పంపిణీ విషయంలో కౌలు రైతులకు అన్యాయం జరిగిందని తెలిపారు. తహశీల్దార్ షేక్ మొహిద్దీన్ మాట్లాడుతూ పాత రేషన్ కార్డులకు బదులుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మండల వ్యాప్తంగా కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ శాఖ ప్రగతి నివేదికను ఆ శాఖ అధికారి వివరిస్తుండగా ఎంపీపీ మాట్లాడుతూ కోవెలకుంట్ల డిపోకు సంబంధించిన బస్సులు గోస్పాడులోని మండల కార్యాలయాల దగ్గర ఉన్న రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఆపడం లేదని, దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది కిలోమీటర్లు దూరంలో ఉన్న బస్టాప్ వరకు నడిచి వెళ్తున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మండల కార్యాలయాల వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల ఉపాధ్యక్షుడు కేడెం రాజు, మండల అధికారులు, సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగని రక్తపాతం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా హొళగుంద మండల పరిధిలోని నెరణికి, నెరణికి తండా, కొత్తపేట కొండ గుహలో వెలసిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరల జైత్రయాత్ర (కర్రల సమరం) గురువారం అర్ధరాత్రి జరిగింది. నిఘనేత్రాలు ఉన్నప్పటికీ కర్రలు నాట్యం ఆడాయి. పోలీసుల వ్యూహాలు ఫలించలేదు. జైత్ర యాత్రలో తల పగిలి ఒకరు, తొక్కిసలాటలో మరొకరు మృతి చెందారు. ఆలూరు మండలం అరికెర చిన్న తిమ్మప్ప (57) సింహాసన కట్ట వద్ద కర్రలతో కొట్టుకోవడంలో తల పగిలి మృతి చెందారు. ఆదోని అరుణ్‌జ్యోతి నగర్ చిన్న ఆంజనేయులు (50) తొక్కిసలాటలో ఊపిరాడక మృతి చెందారు. 80 మందికి గాయాలయ్యాయి. పది మంది పరిస్థితి విషమం ఉంది. క్షతగాత్రులను ఆలూరు, ఆదోని ఆస్పత్రికి తరలించారు. నలుగురిని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. 800 మంది పోలీసులు ఉన్నప్పటికీ రింగ్ కర్రలను దేవరగట్టుకు రాకుండా ఆపలేకపోయారు. అవగాహన సదస్సులు, రింగ్ కర్రలు స్వాధీనం చేసుకున్నప్పటికీ రక్తపాతం ఆగలేదు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు తప్ప నివారించడంలో విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అన్నదాత సుఖీభవ కష్టాలు : రైతులకు అన్నదాత సుఖీభవ కష్టాలు తొలగడం లేదు. ఆగస్టు రెండో తేది నుంచి రైతుల ఖాతాల్లో మొదటి విడత అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం ప్రారంభించారు. కర్నూలులో 2,77,752 మంది రైతులను, నంద్యాల జిల్లాలో 2.07 మంది రైతులను లబ్ధిదారులుగా ప్రకటించారు. వారికి నగదు జమ చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు డబ్బులు పడని వారి సంఖ్య గణనీయంగా ఉండటం గమనార్హం. పథకం నిబంధనల ప్రకారం ఖాతా యాక్టివ్‌గా లేకుంటే నగదు జమ కాదు. దీంతో పాటు భూమి రికార్డులకు ఆధార్ అనుసంధానంతో పాటు రైతు ఈకేవైసీ కూడా చేయించుకోవాలి. వీటిపై చాలా మంది రైతులకు అవగాహన లేకపోవడంతో చేయించుకోలేదు. కొందరు సిబ్బంది సైతం వారికి సమాచారం ఇవ్వకపోవడంతో పథకానికి దూరమయ్యారు. డబ్బులు పడని వారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి డబ్బులు వేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అందుకు సంబంధించిన గ్రీవెన్స్ పోర్టల్ క్లోజ్ అయ్యింది. దీంతో రాని వారు ఎవరికెళ్లి సంప్రదించాలో కూడా తెలియని పరిస్థితి ఉంది. వ్యవసాయ శాఖ కార్యాలయం వద్దకెళ్తే సచివాలయంలోనే అడగాలని అంటున్నారు. సచివాలయానికి వెళ్తే వ్యవసాయ శాఖ కార్యాలయానికే వెళ్లండని చెబుతున్నారు. రెండు దగ్గరకెళ్లినా ఫలితం ఉండటం లేదు. అన్నదాత సుఖీభవక సంబంధించి ఆగస్టు 20వ తేది నాటికే గ్రీవెన్స్ పోర్టల్ క్లోజ్ అయింది. లబ్దిదారులకు అన్నదాత మంజూరులో సమస్య వస్తే వాటిని సరిచేసేందుకు వీల్లేకుండా కార్యాలయాల వద్దకెళుతున్నా వారు కూడా ఏమి చేయలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీవెన్స్ పోర్టల్ ఓపెన్ చేస్తే అందులో లబ్దిదారుల విజ్ఞప్తుల మేరకు వారి వివరాలను సరిచేయడానికి వీలుంటుంది. ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో సమస్యలు ఎక్కడిక్కడే ఉంటున్నాయి.

ప్రయివేటు దోపిడీ : ఆర్‌టిసిలో ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ చార్జీలు వసూలు చేస్తుంటే ప్రయివేట్ ట్రావెల్స్ మాత్రం మామూలు సర్వీసుల్లోనే అదనపు చార్జీ వసూలు చేశారు. పండుగల నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు పలు మార్గాల్లో నిరంతరం ప్రత్యేక తనిఖీలు చేయాల్సి ఉంది. ఎక్కువ మొత్తంలో చార్జీలు వసూలు చేసినా, బస్సులకు ఫిట్‌నెస్ లేకపోయినా జరిమానా విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. ప్రయివేటు బస్సుల్లో అధిక చార్జీల వసూళ్లను నియంత్రించడంలో రవాణా శాఖ అధికారులు విఫలం అయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అవీ..ఇవీ..అన్నీ..

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 28వ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాడవాడలా కెవిపిఎస్ పతాకాలను ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలను నిర్వహించి జాషువాకు నివాళులు అర్పించారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా : కాట్రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణం చేయనున్న కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి ప్రజాశక్తితో శనివారం మాట్లాడారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తనపై నమ్మకంతో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎంపిక చేశారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మార్కెట్ యార్డ్‌కు పూర్వవైభవం తీసుకొస్తానని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు. మార్కెట్ యార్డు రైతులకు ఉపయోగపడే విధంగా చేస్తానని తెలిపారు. మార్కెట్ యార్డులో నిలిచిపోయిన గోదాముల నిర్మాణానికి కృషి చేసి మార్కెట్ యార్డ్ రైతులకు ఉపయోగపడే విధంగా చేస్తానన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో మార్కెట్ యార్డ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

మాట్లాడుతున్న మార్కెట్ యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి

సిఎం చంద్రబాబు మాటిస్తే నెరవేరుస్తారు : టిడిపి

ప్రజాశక్తి - గడివేముల :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటిస్తే తప్పకుండా నెరవేరుస్తారని, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 15 వేలు వారి ఖాతాల్లో జమ చేశారని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గడివేముల మండలం లోని 223 మంది ఆటో డ్రైవర్లకు వారి అకౌంట్లో ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ. 33 లక్షల 45 వేలు జమ చేశారని తెలిపారు.

మాట్లాడుతున్న వంగాల శ్రీనివాస్ రెడ్డి

మంత్రి బీసీ సహకారంతో అభివృద్ధి : భూషన్న

ప్రజాశక్తి - బనగానపల్లె

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో బనగానపల్లె మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొండ నడిపి భూషన్న తెలిపారు. బనగానపల్లె మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కొండ నడిపి భూషన్న ప్రజాశక్తితో మాట్లాడుతూ టిడిపిలోనే బీసీలకు రాజకీయ గుర్తింపు ఉంటుందని తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కష్టపడి చేసే కార్యకర్తలకు గుర్తింపు ఇస్తున్నట్లు చెప్పారు. తనపై నమ్మకంతో బనగానపల్లె మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి ఇచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి పాలనలోనే అభివృద్ధి సాధ్యమని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బీసీలకు తగిన గుర్తింపు ఇస్తూ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండు నడిపి భూషన్న

టిడిపి పాలనలోనే బీసీలకు గుర్తింపు

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

టిడిపి పాలనలోనే బీసీలకు రాజకీయ గుర్తింపు ఉంటుందని బనగానపల్లె మార్కెట్ యార్డ్ డైరెక్టర్ క్రిష్ణగిరి గ్రామానికి చెందిన ఎం.సరస్వతి యాదవ్ తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా సరస్వతి ప్రజాశక్తితో మాట్లాడారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశీస్సులతో నేడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా తనకు అవకాశం కల్పించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.

మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం. సరస్వతి

నేడు బనగానపల్లె మార్కెట్ యార్డ్ పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మార్కెట్ యార్డ్ పాలకమండలి ప్రమాణ స్వీకారం నేడు జరగనున్నట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోరంట్ల శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, వైస్ చైర్మన్‌గా కొండ నడిపి భూషన్న, డైరెక్టర్లుగా గుండం మల్లికార్జున రెడ్డి, ఎం.సరస్వతి, వై.పవన్ కుమార్ రెడ్డి, డి.పర్వీన్, తెలుగు ఇల్లేశ్వరి, పెద్ద దస్తగిరమ్మ, కురం రాధిక, ఎం.పుల్లారెడ్డి, గంగిరెడ్డి సుజాత, తలారి లక్ష్మీదేవి, మహబూబ్ బాషా, ఎం.రమణయ్య, డి.నర్సిబాయి, సభ్యులుగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ బండి ఆంజనేయులు, బనగానపల్లె సర్పంచి ఈసారి ఎల్లమ్మ, నంద్యాల డిపిటిఎంఎ ఎస్.అబ్దుల్ రహిమాన్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని బనగానపల్లె మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుండం మల్లికార్జున రెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా గుండం మల్లికార్జున రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అంబాల రామకృష్ణారెడ్డిల ఆశీస్సులతో బనగానపల్లె మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని తెలిపారు. తనను మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎంపిక చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి, మాజీ ఎంపీ మాజీ మండలాధ్యక్షుడు అంబాల రామకృష్ణారెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. మొదటిసారిగా తాను రాజకీయ పదవిని చేపడుతున్నానని, వారి సహకారంతో భవిష్యత్తులో పలుకూరు గ్రామ అభివృద్ధికి, బనగానపల్లె మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఏడాది పాలనలో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. టిడిపి పార్టీలోనే యువతకు గుర్తింపు ఉంటుందన్నారు. కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తగిన గుర్తింపు ఇస్తారని తెలిపారు.

మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుండం మల్లికార్జున రెడ్డి

మంత్రి బీసీని కలిసిన మార్కెట్ యార్డు కార్యదర్శి

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని బనగానపల్లె మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోరంట్ల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం బనగానపల్లె మార్కెట్ యార్డ్ ఇన్చార్జి కార్యదర్శిగా గోరంట్ల శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సూచించారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం ఇస్తున్న మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోరంట్ల శ్రీనివాసులు

అహోబిలేసున్ని దర్శించుకున్న ప్రముఖ సినీ దర్శకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రాన్ని శనివారం విశ్వంభర సినిమా డైరెక్టర్ వశిష్ట, గబ్బర్ సింగ్ సినిమా దర్శకుడు హరీష్ శంకర్‌లు దర్శించుకున్నారు. లక్ష్మీనరసింహస్వామికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ నరసింహ క్షేత్రాల్లోని ఏడు ఆలయాలను వారు దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు వారిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట అహోబిలం ఈవెంట్ మేనేజర్ బొప్పా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అహోబిలంలో డైరెక్టర్లు వశిష్ట, హరీష్ శంకర్‌లు

అడవులను, వన్యప్రాణులను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రతి ఒక్కరూ అడవులను, వన్యప్రాణులను సంరక్షించుకోవాలని నూతన సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హరినగరం గ్రామంలో అడవులు వన్య ప్రాణుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడితే చట్టం 1972 ప్రకారం కఠిన శిక్ష విధిస్తామన్నారు. వన్యప్రాణుల నివాసాలను సంరక్షించి జీవవైవిధ్యంను పరిరక్షించాలని, వన్యప్రాణులు గ్రామాలోనికి వస్తే వాటికి హాని చేయవద్దన్నారు. అనంతరం గ్రామంలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మత్లర్ భాష, రామకృష్ణ, బీట్ ఆఫీసర్ల , మదన్ గోపాల్, సుభాష్, హుస్సేన్ భాష , వెంకటేశ్వర రెడ్డి, చెక్ పోస్ట్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన దసరా జానపద నృత్య వేషాల పోటీలో పాల్గొన్న బృందాలకు శనివారం గంగిశెట్టి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నగదు బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు నగదు బహుమతులు వరుసగా రూ. 50 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ బృందం సభ్యులు ఫైన్, బంటీ, అఖిల్, సాయి, సన, క్రైష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పాణ్యం

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పాణ్యం ఎఈ మదుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 13న చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను విద్యుత్ ఏఈ మధుసూదన్ యాదవ్, లైన్‌మెన్లు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేయాలని, వేతన బకాయిలు చెల్లించాలన్నారు.కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో ఈ నెల 15 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్మెన్లు నరసింహారావు, శ్రీనివాసులు, గోపాల్, జనార్దన్, ప్రసాద్, షరీఫ్ పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని శెట్టివీడు గ్రామంలో మాజీ సర్పంచి, టిడిపి నాయకులు నరసింహారెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేపట్టారు. తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 39 చౌకదుకాణాలకు గాను 15,600 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో విఆర్ఓ వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు మహబూబ్‌భాష, మాబుషరీఫ్, డీలర్లు, తలారి నరసింహ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాగలమర్రిలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచి

వైభవంగా దర్గాలో గంధం మహోత్సవం

- ఫాతేహాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని బేతంచర్ల రోడ్డులో ఉన్న జండే వాలే సాహెబ్ దర్గాలో గంధం మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. మత గురువు సయ్యద్ అబ్బాల్ ఆల్ హసని అల్ హుస్సేని అల్ ఖాద్రి అల్ జిలానీ వారి ఆధ్వర్యంలో దర్గా - ఎ - ఝుండేవాలే సాహెబ్ వారి గంధం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. దర్గా నూతన నిర్మాణ నమూనాను మాజీ ఎమ్మెల్యే పరిశీలించారు. మత గురువుకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి అంబటి రవి కుమార్ రెడ్డి,జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు అబ్దుల్ కలాం, ముక్తియార్, ఎక్బాల్, సయ్యద్ బాషా, షాషా, మహమ్మద్ హుస్సేన్, వలి తదితరులు పాల్గొన్నారు.

ఫతేహాలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

స్వరూప్ సిన్హాకు.. జీవిత సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కర్నూలు మోషన్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బివి.స్వరూప్ సిన్హా జీవిత సాఫల్య పురస్కారం కోసం ఎంపికైనట్లు లయన్స్ క్లబ్, అలియెన్స్ క్లబ్ సంయుక్త సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. స్వరూప్ సిన్హా తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎంఎస్సి బొటనీ, పిహెచ్‌డి చేశారు. శ్రీ జయేంద్ర సరస్వతి డిగ్రీ కళాశాల, మోంటెస్సోరి, శాంతినికేతన్ కళా శాలల్లో అధ్యాపకులుగా, ప్రిన్సిపాల్‌గా సుమారు 40 సంవత్సరాలుగా వృక్ష శాస్త్రాన్ని బోధిస్తూ విద్యార్థుల, వారి తల్లిదండ్రుల నుండి ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు పొందారు. రచనా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ పలు పురస్కారాలను పొందారు. యువతకు విద్యతో పాటు నైతిక విలువలను, జీవితం పట్ల సానుకూల దృక్పథం, సమాజ సేవ, కళా సాంస్కృతిక రంగాలలో ప్రోత్సాహాన్ని అందజేస్తున్నారు. వీరికి జీవిత సాఫల్య పురస్కారంతో పాటుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ, ఉత్తమ భాషా నైపుణ్య పురస్కారాలను ఆదివారం సాయంత్రం 3గంటలకు కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగే సభలో అందజేస్తామని శ్రీనివాస్ తెలిపారు.

ఉద్యోగుల డిఎ బకాయిలు చెల్లించాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : ఉద్యోగుల డిఎ బకాయిలను చెల్లించాలని ఫ్యాప్టో నాయకులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని బ్రాహ్మణకొట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని, ఐఆర్‌ను ఇవ్వాలని కోరారు. బకాయి పడ్డ 4డిఎలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇహెచ్‌ఎస్ ద్వారా అన్ని రకాల హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం ఇవ్వాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముజాహిద్ పాషా, ప్రమీలరాణి పాల్గొన్నారు.

నందవరం : ఈ నెల 7న చేపట్టే చలో విజయవాడను జయప్రదం చేయాలని ఫ్యాప్టో నాయకులు జె. ఎల్లప్ప, జి.బసవరాజ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వవిద్యారంగాన్ని కాపాడుకోవడానికి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిల సాధనకై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సామూహిక మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టండి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని రెండో వార్డు ఖల్లా వీధి నందు సామూహిక మరుగుదొడ్లు మరమ్మత్తులు చేసి ప్రజలకు ఉపయోగంలోకి తెచ్చి సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్ నగర నాయకులు ఎస్‌డి. ఖాజా పాషా, చాంద్ బాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వాటర్ ట్యాంక్‌లో నీరు లేక, బోరు ఉన్నా నీళ్లు లేక, కుళాయిలు లేక గొళ్ళెం వేసి ఉంచిన పరిస్థితి ఉందని వివరించారు. దీంతో అక్కడి స్థానికులు గొర్రెలను, పొట్టేళ్లను బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెండవ వార్డు సామూహిక మరుగుదొడ్లు తెరిపించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

8 గంటల పని రద్దు దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు

ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 13 గంటలకు మార్చడం దుర్మార్గమని, కార్మికుల శ్రమను దోపిడీ చేయడం తప్పా మరోటికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం ప్రజా సంఘాల నాయకులు టి. గోపాలకృష్ణ, కొంగర వెంకటేశ్వర్లు, బోయ స్వాములు, బోయ కృష్ణలతో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రద్దు చేసి 13 గంటలకు చట్టబద్ధత కల్పించడం ఉద్యోగ, కార్మికుల శ్రమను దోపిడీ చేసి పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం తప్పా మరొకటి కాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 8 గంటలను 10 గంటలకు చట్టబద్ధత చేయగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 13 గంటలకు చట్టబద్ధత కల్పించడం దుర్మార్గమన్నారు. పట్టపగలే మహిళలకు రక్షణ లేక అనేక రూపాల్లో అఘాయిత్యాలు జరుగుతున్నాయని, రాత్రి పూట మహిళలు పని చేయాలని కొత్త చట్టాన్ని తీసుకు రావడం విచారకరమన్నారు. పేదల ప్రభుత్వమని చెప్పుకునే కూటమి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశనంటుతున్నా.. వాటిని నియంత్రించడంలో విఫలమైందన్నారు. ధరలకు అనుగుణంగా ఉద్యోగ, కార్మికుల జీతభత్యాలను రెండేళ్లకోసారి సవరించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోగా 8 గంటల పనిని 13 గంటలకు చట్టబద్ధత కల్పించడం దుర్మార్గమన్నారు. పెంచిన పని గంటలను సవరించకపోతే కూటమి ప్రభుత్వం బోనులో నలబడాల్సి వస్తుందని హెచ్చరించారు.

శ్రీశైలం 8 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ఎనిమిది గేట్ల ద్వారా నీటి విడుదలను చేస్తున్నారు. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల నుండి 2,09,650 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 17,916 క్యూసెక్కులు, హంద్రీ నుండి 250 క్యూసెక్కులతో కలిపి జలాశయానికి 2,27,816 క్యూసెక్కుల నీరు చేరుతుంది. అదే సమయానికి జలాశయ నీటి మట్టం 885 అడుగులకు గాను 884.20 గరిష్ఠ స్థాయి చేరువలో ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గాను 210.9946 టీఎంసీలుగా నమోదైంది. అలాగే శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడుకు 5,000, హంద్రీనీవా సుజలా స్రవంతికి 2817 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఎనిమిది గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువ సాగర్‌కు 2,21,664క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో గడిచిన 24 గంటలలో 39,942 క్యూసెక్కుల నీటితో 16.974 మిలియన్ యూనిట్ల విద్యుత్తును, కుడి గట్టు విద్యుత్ కేంద్రంలో 30,375 క్యూసెక్కుల నీటితో 15.317 మిలియన్ యూనిట్ల విద్యుత్‌తో 65,976 క్యూసెక్కులతోపాటు 8 గేట్ల ద్వారా కలిపి దిగువ నాగార్జునసాగర్‌కు 2,87,640 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇదే నీటి ప్రవాహం కొనసాగితే జలాశయలో 884 అడుగుల నీటి నిల్వను పాటిస్తూ మళ్లీ ఒకటి లేదా రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు.

'గుండ్రేవుల' సాధనకు పోరాడుదాం

- నవంబర్‌లో ప్రాజెక్టు సాధనకు దీక్ష - కెపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీహర్ష

ప్రజాశక్తి-కోడుమూరు

సి.బెళగల్ మండల పరిధిలోని తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష తెలిపారు. శనివారం కోడుమూరులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులతో సమావేశమై, ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. సి.బెళగల్ మండల కేంద్రంతో పాటు సంగాల గ్రామ రైతులతో గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై చర్చించారు. అనంతరం తుంగభద్ర నది వద్ద గుండ్రేవుల ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. శ్రీహర్ష మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో మన ప్రాంతం ఉందని, ఎందరో హేమాహేమీలు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ప్రయోజనం శూన్యమైందని అన్నారు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వెనుకబాటుతనానికి ఇప్పటికైనా పాలకులు, ప్రజలు ఒక్కటై మన ప్రాంతం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కర్నూలు నగరంలో ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులతో కలిసి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా కర్నూలు నగరానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెపిఎస్ సభ్యులు హరినాథ్ గౌడ్, సిహెచ్‌శ్రీనివాసులు, సురేష్, సోమశేఖర్, వెంకట్, రామాంజనేయులు పాల్గొన్నారు.

త్వరలో గిరిజనులకు స్వచ్ఛమైన తాగునీరు :ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ

పైపులైన్ పనులు పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

చెంచు గూడెంలో ఉన్న చెంచు గిరిజనులకు తాగునీరు అందించేందుకు జరుగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తి లేదని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మహమ్మద్ జుబేర్ పేర్కొన్నారు. మండలంలోని జానాల గూడెం, బలపాలతిప్ప, సిద్దేశ్వరం గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి కులాయి పైప్ లైన్ పనులను కాంట్రాక్టర్‌తో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. పైపులైన్ పనులు పూర్తి చేసి త్వరలోనే చెంచు, గిరిజనులకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని తెలిపారు. మండలంలోని జానాల గూడెంకు రూ. 6 లక్షలు, సిద్దేశ్వరంకు రూ. 3 లక్షలు, బలపాలతిప్ప రూ. 4 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే కొన్ని గూడెంలలో పనులు జరుగుతున్నాలయని తెలిపారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. మంచినీటి ట్యాంకు, పైపులైను, కుళాయిలు పనులను ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పనుల నాణ్యతలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత గ్రామస్తులు నాణ్యతగా పనులు చేయించుకోవాలని సూచించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి స్వచ్ఛమైన తాగునీరు ఇస్తామన్నారు. ఆయన వెంట కాంట్రాక్టర్ మద్దిలేటి యాదవ్ ఉన్నారు.

కుల నిర్మూలనే కెవిపిఎస్ లక్ష్యం

- కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి. యేసురత్నం

ప్రజాశక్తి - ఆత్మకూర్

అనగారిన వర్గాలను ఐక్యం చేసి ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలనే లక్ష్యంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఏర్పడిందని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వి. యేసురత్నం జిల్లా సహాయ కార్యదర్శులు పాతకోట భాస్కర్, ఎన్. సంపత్ అన్నారు. కెవిపిఎస్ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్ వద్ద కెవిపిఎస్ జెండాను ఆయన శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. 1998 అక్టోబర్ 2న కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం ఆత్మగౌరవం సమానత్వం కులనిర్మూలన నినాదాలతో ఏర్పడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సర్వే నిర్వహించి వివిధ రూపాలలో ఉన్న అంటరానితనాన్ని దళితుల సామాజిక స్థితిగతులను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం కోసం నాటి టిడిపి ప్రభుత్వంపైన పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినట్లు గుర్తు చేశారు. కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేయడంతోపాటు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు కోసం నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినా నేటికీ అంటరానితనం వివిధ రూపాల్లో కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, కార్పొరేషన్లకు నిధులు లేక దళితుల సంక్షేమం కొరవడిందని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు, బండారు రాజశేఖర్, సుధాకర్, వెంకటేశ్వర్లు, స్వాములు, ఉరుకుంద శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

- విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ అబ్రహాం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ అబ్రహాం పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీసాయి బిఇడి కళాశాలలో నూతనంగా ఎంపికైన శిక్షణ క్యాంపును డిఇఒ పి. జనార్దన్‌రెడ్డితో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. జాయింట్ డైరెక్టర్ అబ్రహాం మాట్లాడుతూ తాను 2000లో ఎస్జిటి ఉపాధ్యాయుడుగా ఉద్యోగం పొంది అంచలంచలుగా జాయింట్ డైరెక్టర్ స్థాయికి వచ్చానని వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడు జాతి నిర్మాణం కోసం కష్టపడి ఇష్టంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. డిఇఒ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడం అభినందనీయమన్నారు. సిఎం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అకుంఠిత దీక్షతో విద్యాశాఖ ఉన్నతమైన అధికారి స్థాయి చివరి ఉద్యోగి వరకు రాత్రింబవళ్ళు కష్టపడి కేవలం 150 రోజుల్లో ఉద్యోగాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులను ఒకే వేదికపై చేర్చి వారందరికీ నియామక పత్రాలు ఇచ్చి గిన్నిస్ బుక్ రికార్డులో ఎక్కి చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నందికొట్కూరు ఎంఇఒ రామిరెడ్డి, పగిడ్యాల ఎంఇఒ సుభాన్, ఎపిఒ రాంమోహన్, సెంటర్ ఇన్‌ఛార్జి నాగేందర్ ప్రసాద్, పీడీలు వీరన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మార్కెట్ యాడ్ కార్యదర్శి

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

బనగానపల్లె మార్కెట్ యార్డ్ ఇన్‌ఛార్జీ కార్యదర్శిగా గోరంట్ల శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించి ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఆయనకు సూచించారు.

వైభవంగా దుర్గామాత నిమజ్జనం

ప్రజాశక్తి - బేతంచెర్ల : దసరా శరన్నవరాత్రులు సందర్భంగా పట్టణంలో దుర్గామాత నిమజ్జనాన్ని శనివారం అత్యంత వైభవంగా ఊరేగింపుతో కర్నూల్ రహదారిలోని అయ్యల చెరువు వినాయక ఘాట్‌లో నిమజ్జనం చేశారు. పట్టణంలోని హనుమాన్ నగర్, సంజీవ నగర్ ఎస్బిఐ సమీపంలో ఏర్పాటు చేసిన డాక్టర్ శంకర్ రెడ్డి వీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల ఊరేగింపు వేద తాళాలు డప్పు వాయిద్యాలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళారూపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. డోన్ డిఎస్పి శ్రీనివాస్, బేతంచెర్ల సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రమేష్ బాబు పర్యవేక్షణలో అవాంఛనీయ సంఘటన జరగకుండా నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

కూటమి శ్రమజీవులకు చేయూత

ఆత్మకూరు : ఆటో డ్రైవర్లతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆటో డ్రైవర్లకు అండగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏడాదికి రూ.15వేల ఆర్థిక సహాయం అందించి ఆటో కార్మికుల కుటుంబాల్లో వెలుగు నింపిందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టంలోని నంద్యాల టర్నింగ్ నుంచి ఎమ్మెల్యే శనివారం స్వయంగా ఆటో నడిపి ర్యాలీ నిర్వహించారు. గౌడ్ సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేయడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కెవి రెడ్డి, స్థానిక అధికారులు, టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్ : కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి అన్నారు. వాహన మిత్ర పథకం పంపిణీలో భాగంగా ఎంపిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. మండలంలోని 315 మంది ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 15వేల చొప్పున వారి ఖాతాలో నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆటో కార్మికులు బండి ఆత్మకూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు గంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షులు కంచర్ల మనోహర్ చౌదరి, కేసీ కెనాల్ డబ్ల్యూయుఎ అధ్యక్షులు బైరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ గాయత్రి, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమం ఆటో డ్రైవర్లకు ఒక వరమని బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ అన్నారు. బేతంచర్ల మున్సిపల్ కార్యాలయంలో ఆటో కార్మికుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు సిఎం ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. అర్హులైన ప్రతి ఆటో కార్మికుడికి వారి బ్యాంకు ఖాతాలో రూ. 15 వేలు జమవుతాయన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఎఇ శేఖర్, రమణ, ఆటో డ్రైవర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహానంది : ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేసి కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. గాజులపల్లె సచివాలయం-1వద్ద ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి సిఎం ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బుడ్డారెడ్డి యశస్విని, సర్పంచి చంటి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సర్పంచి అస్లాం బాష, శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. పట్టణంలోని జమ్మి చెట్టు నుండి చాగంటి ఫంక్షన్ హాల్ వరకు శనివారం నిర్వహించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని దసరా కానుకగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, పలుచని మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ముర్తుజావలి పాల్గొన్నారు.

ఆదోని : చాలీచాలని ఆదాయంతో బ్రతుకు నెట్టుకొస్తున్న ఆటో డ్రైవర్లకు ప్రతి ఒక్కరు గౌరవిస్తూ అండగా నిలవాలని ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బిటి నాయుడు తెలిపారు. మున్సిపల్ మైదానంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ ఆధ్వర్యంలో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, జనసేన ఇన్చార్జి మల్లప్ప టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే.. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి, టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్చార్జి గుడిసె ఆది కృష్ణమ్మ ఆటో డ్రైవర్లతో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మురళి, మాజీ కౌన్సిలర్ మారుతి, ఓంకార్, గోపాల్, కలుబావి మల్లికార్జున, మహాదేవ పాల్గొన్నారు.

పత్తికొండ : సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ముని నాయుడు, ఎంపీటీసీ రాజు అన్నారు. మండల పరిధిలోని చక్రాలలో టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లు కలిసి సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు వారి ఖాతాల్లోకి 15వేలు జమ చేశారన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు చిన్న మునీస్వామి , చిరంజీవి మట్టి రాజు, చంద్ర, వీరేష్, మధు వెల్ఫేర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న కూటమినాయకులు

దుండగులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మార్పీఎస్

ప్రజాశక్తి - కోసిగి

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గురువారం రాత్రి సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు నిప్పటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ,సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాల చేసిన మానవ మగాలను కఠినంగా శిక్షించాలంటూ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతకుంట.సామెల్ తీవ్రంగా ఖండించారు.శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేదంటే దేశంలో సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మనువాద మతోన్మాదులను ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగకుండా ప్రభుత్వం కాలిన విగ్రహ స్థలంలో ప్రభుత్వం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తాలూకా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ కొట్టాల.జయన్న , కార్యదర్శి.వందగల్లు.నరసయ్య , సజ్జలగూడెం. నరసింహులు , పెద్ద బొంపల్లి. జేమ్స్, శాంతిరాజు, హనుమంతు పాల్గొన్నారు.

ఎక్స్‌రే మిషన్‌కు తుప్పు

- కాళ్లు, చేతులు విరిగితే ప్రయివేటు ఆస్పత్రిని ఆశ్రయించాల్సిందే

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యాధికారుల నిర్లక్ష్యంతో లక్షలు విలువచేసే ఎక్స రే మిషన్ తుప్పు పడుతోంది. దీంతో కాళ్లు చేతులు విరిగితే ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆ ఆస్పత్రులయాజమాన్యాలు వేలకు వేలు దండుకుంటున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్స రే మిషన్ కేటాయించి రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఆర్థోపెడిక్ డాక్టర్, సరిపడా సిబ్బంది లేక ఎక్స రే మిషన్ తుప్పు పడుతోంది. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు ఆసుపత్రికి సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆస్పత్రి ఇన్చార్జి హారికను వివరణ కోరగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారి ఆదేశాల మేరకు వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు.

నగరపాలక ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

- కమిషనర్ తిట్టడమే కారణం - కమిషనర్ వ్యవహారశైలిపై ఉద్యోగ సంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఇష్టానుసారంగా మాట్లాడుతూ తిట్టడంతో ఓ ఉద్యోగి కార్పొరేషన్ కార్యాలయం ఎదుటే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కమిషనర్ పి విశ్వనాథ్ శనివారం రెవెన్యూ విభాగం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ విభాగం ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్, సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వాజిద్ పర్ఫామెన్స్ బాగున్నా ఏదో వంక పెట్టి అది లేదు ఇది లేదంటూ ప్రశ్నించి నీవు సక్రమంగా పనిచేయడం లేదు నీకుమెమో పంపిస్తాను అని చెప్పడంతో పాటు తిట్టారు. దీంతో తాను భార్య పిల్లలతో కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని చెప్పి సదరు ఉద్యోగి అక్కడి నుండి వెళ్లిపోయారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం వద్దకు పెట్రోల్ తెచ్చుకొని భార్య పిల్లలను కార్యాలయానికి పిలుచుకున్నాడు. ఈ విషయం నగరపాలక సంస్థ సుపీరియర్ ఎంప్లాయిస్ యూనియన్ దృష్టికి రావడంతో అందరూ కలిసి అదనపు కమిషనర్ వద్దకు పోయి ఉన్న విషయంలో తెలియజేశారు. అంతలో మేయర్ బివై రామయ్య కార్యాలయానికి చేరుకొని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలను తెలుసుకున్నారు. అంతలోనే నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న 132 సచివాలయాల అడ్మిన్లు, రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న

సిబ్బంది భారీ సంఖ్యలో నగరపాలక సంస్థకు చేరుకున్నారు. మేయర్ అన్ని విభాగాల అధిపతులతో మాట్లాడిన అనంతరం తాను కమిషనర్‌తో పద్ధతిని మార్చుకోమని చెపుతానని హామీ ఇచ్చారు. దాంతో అందరూ శాంతించి వెళ్లిపోయారు.

జల క్రీడల హబ్‌గా కర్నూలు : డిఇఒ, డిఎస్‌డిఒ

- ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లా పరిషత్

రాష్ట్రంలో జిల్లా క్రీడలకు హబ్‌గా కర్నూలు నిలుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా క్రీడల అభివద్ధి అధికారి భూపతిరావు అన్నారు. శనివారం గార్గేయపురం చెరువులో రాష్ట్ర స్థాయి 4వ కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలను రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు సెంటర్ ఇన్చార్జ్ కార్తికేయన్, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, కర్నూలు జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షులు సాయి కృష్ణ కలిసి ప్రారంభించారు. డిఈఓ శామ్యూల్ పాల్ మాట్లాడుతూ నూతన క్రీడలను అభివద్ధి చేసేందుకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు. డిఎస్‌డిఓ భూపతిరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుంచి చేయూత నందిస్తామన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఫలితాలు సాధించవచ్చు అన్నారు. రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ కుమార్ మాట్లాడుతూ క్రీడా కారులు తాము ఎంచుకున్న క్రీడల్లో సత్తా చాటేందుకు సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో కెనోయింగ్, కయాకింగ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు శివారెడ్డి, ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ సెక్రెటరీ మంచికంటి అవినాష్‌శెట్టి, కర్నూలు జిల్లా వాటర్ స్పోర్ట్స్ కోచ్ చంద్రశేఖర్, జిల్లా స్కేటింగ్ సంఘం సునీల్ కుమార్, జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగర త్నమయ్య పాల్గొన్నారు.

12వ పిఆర్‌సి ప్రకటించండి

- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి

ప్రజాశక్తి- కోడుమూరు

పెండింగ్‌లో ఉన్న ఆర్థిక డిమాండ్ల సాధన కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు 7న విజయవాడ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరగబోయే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నవీన్ పాటి తెలిపారు. నిరసన కార్యక్రమ కరపత్రాలను కోడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విడుదల చేశారు. నవీన్ పాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినప్పటికీ ఉద్యోగుల ఆర్థిక డిమాండ్లపై ఎటువంటి సానుకూల స్పందన లేకపోవడం చాలా దారుణమని అన్నారు. దీనితోపాటు ఉపాధ్యాయ వర్గంపైన బోధనేతర కార్యక్రమాల ద్వారా అనవసరమైన పని భారాన్ని మోపుతూ బోధనకు దూరం చేయడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న డిఎల సాధన కోసం, తక్షణమే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పిఆర్సి కమిషన్ నియమించాలనే, డిమాండ్లతో పాటు ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించాలని కోరుతూ ఈనెల ఏడవ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షఫీ, కృష్ణవేణి, సరస్వతి, సులోచన హాజరయ్యారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ కెవిపిఎస్ కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు కొత్త బస్టాండ్ వద్ద సుందరయ్య జంక్షన్‌లో నిరసన తెలిపారు. కెవిపిఎస్ నగర అధ్యక్షులు జి. యేసు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనందబాబు, నగర కార్యదర్శి ఎం.భాస్కర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.అబ్దుల్లా, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇ.నాగరాజు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పు పెట్టడం రాజ్యాంగ ద్రోహమని, ఇది దుండగుల చర్య కాదు మత ఉన్మాదుల దాష్టికమన్నారు. మరణించిన అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి, ప్రశ్నించే తత్వాన్ని అడ్డుకోవాలనే కుట్ర చేస్తున్నారన్నారు. సమాజం బతికున్నంత వరకు అంబేద్కర్ భావజాలం బతికే ఉంటుందన్నారు. అంతరాలు లేని, కుల దోపిడీ లేని సమాజం కావాలని కోరుకున్న అంబేద్కర్ కు నిప్పు పెట్టాలని చూస్తే.. ఆ నిప్పుల్లో నుండే భగభగ మండే అగ్ని కణంలో మ రింత రెట్టింపు చైతన్యాన్ని అం బేద్కర్ ప్రసాదిస్తాడన్నారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించా లన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాఘవేంద్ర, కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షులు చిన్న రోషి, సహాయ కార్యదర్శి చిన్న, ఆనంద్, రామాంజనేయులు, నాయకులు రమేష్, జమ్మన్న, సూరిబాబు, పిఎన్ఎం జిల్లా నాయకులు సుంకన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎండి.ఆనంద్‌బాబు

ఆదోనిలో ఎస్ఇ ప్రదీప్‌కుమార్‌ను సన్మానిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ఎస్ఇని కలిసిన కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఆదోని

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ నాయకులు ప్రేమ్ కుమార్ , శ్రీనివాసులు కోరారు. విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ప్రదీప్‌కుమార్ ఎస్ఇగా ఆదోనికి వచ్చిన ఆయనను శనివారం ఆదోని విద్యుత్ శాఖ కార్యాలయంలో పూలమాల శాలువాతో సన్మానం చేశారు. వారు మాట్లాడారు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న తాము అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎస్ఇని కలిసిన వారిలో సంతే కుడ్లూరు వెంకటేశులు, బాలరాజు, శరణప్ప, రవికుమార్, రుద్ర వున్నారు.

వర్షంతో నష్టపోయిన వారికి సాయమందించాలి

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని పట్టణంలో భారీ వర్షాలకు నష్టపోయిన పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బాధితులు తో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ లక్ష్మయ్యకు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న మాట్లాడారు. ఆదోని పట్టణంలో గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరి తిండి గింజలు, బట్టలు, సామగ్రి తడిచి నష్టపోయిన అధికారులు పట్టించుకోలేదన్నారు.గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలో ఉన్న తిండి గింజలు, బట్టలు, నిత్యవసర సరుకులు పూర్తిగా నీళ్లలో కొట్టుకుపోయాయి. దీంతో డిఎస్‌పి బంగ్లా రోడులోని పేదలు పూర్తిగా నష్టపోయారని, సహాయక చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన పేద కుటుంబాలను ఆదుకో లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భారీ వర్షాలకు నష్టపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం కింద రూ.20వేలు ఆర్థిక సహాయం,నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు వెంకటేశు లు, వీరేష్, నాగరాజు, వెంకటేష్, శ్రీనివాసులు, నష్టపోయిన కుటుంబాల మహిళలు లక్ష్మి, రంగమ్మ, తిమ్మక్క, సరోజమ్మ, మంగమ్మ, బేగం వున్నారు.

ఫేక్ కాల్స్‌ను నమ్మొద్దు

ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎటివి. రమాదేవి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డ్రగ్ అధికారుమంటూ ఆన్‌లైన్‌లో డబ్బులు పంపకపోతే మెడికల్ షాపులు రైడ్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడే ఫేక్‌ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఎవరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎటివి రమాదేవి అన్నారు. ఆమె మాట్లాడుతూ కొందర నేరగాళ్ళు మెడికల్ షాపులకు డ్రగ్ అధికార్లమంటూ ఫేక్ ఫోన్ కాల్స్ చేస్తూ తమకు ఫోన్ పే ద్వారా డబ్బులు పంపాలని లేదంటే తమ షాపులను సీజ్ చేస్తామని, లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని ఫోన్ చేస్తూ బెదిరిస్తున్నారన్నారు. అలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని అలాంటివి వస్తే తమ దృష్టికీ తేవాలని లేదా సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

ఆటో డ్రైవర్లకు ఆర్థికచేయూత : టిడిపి

ప్రజాశక్తి- ఆలూరు

ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ దసరా కానుకగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని ఆలూరు నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైగింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. శనివారం ఆలూరు లోని జూనియర్ కళాశాల ఆడిటరియంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించారు. వైకుంఠం జ్యోతి స్వగృహం నుండి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వరకు ఆటోపై ఎక్కి ప్రజలకు అభివదాం చేస్తూ, నాయకులతో కలిసి భారీ ర్యాలీతో సభ ప్రాంగణం చేరుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నాటినుండి ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని స్వయంగా ఆటో డ్రైవర్ల సమస్యను తెలుసుకొని వారికి అండగా నిలవాలని ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటోడ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించి ఒక్కో లబ్ధిదారునికి రూ.15వేలు నేరుగా డ్రైవర్ల అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ పిడి చిరంజీవి,ఆరు మండలాల ఎంపిడిఒలు, కూటమి నాయకులు, కార్యకర్తలు , ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైకుంఠం జ్యోతి

పత్తిపంటను పరిశీలిస్తున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, తదితరులు

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

6న తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి-ఆదోని

అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న ఆధ్వర్యంలో మండలం పరిధిలో పెద్దహరివాణం గ్రామంలో పత్తి పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటను ఎకరాకు రూ.30 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8వేల ఇచ్చి రైతుల ఆదుకోవాలని,2023–24 సంవత్సరానికి సంబంధించిన ఇన్పుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈనెల 6న ఆదోని తహశీల్దార్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు మండలంలోని రైతులు పాల్గొనాలని కోరారు. రైతు సంఘం మండల నాయకులు అయ్యన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగప్ప,రైతులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ మాల మల్లేశ్వర రథోత్సవం

-వేలాదిమంది భక్తులతో నిండిన దేవరగట్టు

ప్రజాశక్తి -హోళగుంద

శ్రీ మాల మల్లేశ్వర రథోత్సవం వేలాదిమంది భక్తులతో కదలిన రథం స్వామివార్ల జయతే భాగంగా శనివారం రథోత్సవ కార్యక్రమాన్ని వేలాదిమంది తిలకించారు. మన రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా యాత్రికులు బన్నీ ఉత్సవం ముగిసే వరకు ఇక్కడ తమ బంధువుల దగ్గర ఉండి తమ భక్తిని చాటుకోవడం విశేషం. స్వామివార్ల రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు భక్తులు కోలాటాలు నృత్యాలు డమరుకు నాదాలు చేస్తూ మేళతాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కనీస సౌకర్యాలు కరువు

దేవరగట్టు బన్నీ ఉత్సవాలలో కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రత్యేకంగా మహిళలకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేకపోయారు. ఆరుబయట అందరు చూస్తుండగా మలవిసర్జన బహిర్భూమికి పోవలిసన పరిస్థితి ఏర్పడింది. దేవరగట్టు ఉత్సవాలకైతే ప్రత్యేకంగా ప్రభుత్వం లైటింగ్ శానిటేషన్ కోసం నిధులు కూడా విడుదల చేస్తుంది. సదరు నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలన్నారు

శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా రేఖగౌడ్

హర్షం వ్యక్తం చేసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అందించిన సేవ లను గుర్తించి పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎమ్మిగనూరు ఇంచార్జీ రేఖగౌడ్ ను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా ఎంపిక చేయడంపై నియోజక వర్గ జనసేన నాయకులు గానిగ బాషా హర్షం వ్యక్తం చేశారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలోనే రాయలసీమ ప్రాంతంలో కొలువైన శ్రీశైలం మల్లన్న పుణ్యక్షేత్రానికి పాలక మండలిలో సభ్యురాలుగా నియమించడం సంతోషమన్నారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మా నాయకురాలు రేఖగౌడ్‌కు అందిం చిన గొప్ప అవ కాశంగా భావిస్తున్నామని జనసేన నాయకులు మాలిక్, నాగేష్, ఖాసిం సాహెబ్, ఉత్తేజ్, వినోద్, మధు, మునిస్వామి, వెంకటేష్ తెలిపారు.

గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి ఆస్పరి

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవడంతో పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఒ మద్దమ్మ సూచించారు. శనివారం మండల పరిధిలోని ములుగుందంలో 8వ పోషన్ మా కార్యక్రమాని సూపర్ వైజర్ పద్మవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండి ఎప్పటికప్పుడు డాక్టర్లను సంప్రదించి ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని సూచించా రు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని తెలిపారు. ఇంటి పరిసరాలను కూడా అందరూ పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్యాల బారిన పడకుండా అవగాహ న కల్పించారు. నిత్యం చేతులను శుభ్రం చేసుకోవాలని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కిడ్నీతో కూతురికి కొత్తజీవితం ఇచ్చిన తల్లి

- మేడికవర్ హాస్పిటల్స్‌లో విజయవంతమైన మార్పిడి

ప్రజాశక్తి-హాస్పిటల్

మేడికవర్ హాస్పిటల్స్‌లో తొలిసారిగా డయాబెటిక్ పేషెంట్ అయినా తల్లి తన కిడ్నీని తన కూతురుకి ఇవ్వడంతో కిడ్నీ మార్పిడి విజయవంతమైంది. డోన్‌కుచెందిన 34 యేళ్ల ప్రత్యూష అమ్మికు తన రెండు కిడ్నీలు ఫెయిల్ అయి బాధపడుతున్నారు. తల్లి జయమ్మ వయసు 55యేళ్లు తన కూతురుని కాపాడుకోడం కోసం తన కిడ్నీని డొనేట్ చెయ్యాలనుకుంది. తల్లి బ్లడ్ గ్రూప్ఎ–పాజిటివ్, ప్రత్యూష బ్లడ్ గ్రూప్ కూడా ఒకటి కావడంతో కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ప్రయివేటు ఆసుపత్రిలో రక్త పరీక్ష చేయించుకోగా, రక్త పరీక్షలో తనకు షుగర్ ఉందని తెలిసింది. హెచ్‌బిఎ1సి – 7.5 వచ్చింది. చాలా మంది ఆమెకు చెప్పారు షుగర్ ఉంది కాబట్టి కిడ్నీ డొనేట్ చేయలేమని అనుకున్నారు. అన్ని హాస్పిటల్స్ తిరిగాక జులై 14న మేడికవర్ హాస్పిటల్‌కు వచ్చారు. మెడికవర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు మూత్రపిండ మార్పిడి వైద్యుడు డాక్టర్ సిద్ధార్థ్ హేరూర్ భరోసా ఇచ్చారు. ఒక నెల లొనే షుగర్‌ని మందులతో కంట్రోల్ చేసి,హెచ్‌బిఎ1సి – 6.3 కి తెచ్చారు. సెప్టెంబర్ 24న ఆడ్మిట్ చేసుకొని షుగర్ పరీక్ష చేసి, ఉరినే ప్రోటీన్ పరీక్ష చేసి, కంటి పరీక్ష చేసి, కిడ్నీ బయాప్సీ అన్ని టెస్టులు చేసారు. కిడ్నీకి ఎలాంటి ఎఫక్ట్ జరగలేదని తెలిసిన తర్వాతనే కిడ్నీ మార్పిడికి డాక్టర్ అంగీకరించారు. సెప్టెంబర్ 27న ఆమెకు ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ చేశారు. 24 గంటలులో ప్రత్యూష క్రియాటినిన్ 7 నుండి 0.8 వరకు , సర్జరీ ముందు 24 ఎల్‌టిఎస్ ఉరినే ఔట్పుత్‌తో ఉండేది. సర్జరీ తరువాత 5 ఎల్‌టిఎస్‌కు ఉరినే ఔట్పుత్ రవడంతో వందశాతం విజయవంతంగా డోనర్ రెసిపిఎంట్ శనివారం డిశ్చార్జ్ అయ్యారు.

ప్రత్యూషతో వైద్యులు, మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది

కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి -కోడుమూరు

కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. కోడుమూరు మండలం సిఐటియు మండల మహాసభ స్థానిక సంత మార్కెట్ నందు సుందరయ్య భవన్లో గఫూర్ మియా అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథి పిఎస్.రాధాకృష్ణ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై రకరకాల చట్టాలను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. సుప్రీంకోర్టు చెప్పిన జిఒ ప్రకారం ప్రతి కార్మికునికి రూ.32వేల వేతనం ఇవ్వాన్నారు. దేశంలో ఉన్నటువంటి కార్మికులందరూ తమ శ్రమను ఫనంగాపెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. గతంలో కార్మికులకు 44 రకాల చట్టాలు ఉండేవి అందులో ఎవరి హక్కుల కోసం వాళ్లు పోరాటం చేయడానికి అవకాశం ఉండేదని, నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 లేబర్ కోడ్ చట్టాలను నాలుగు చట్టాలుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నా రన్నారు. తమ హక్కులను అడిగే స్థితిని కూడా లేకుండా చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కార్మికు లందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఎందు కంటే పోరాడితేనే తప్ప ఈ ప్రభుత్వాలు దిగి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. సిఐటియు జాతీయ మహాసభలు జనవరిలో విశాఖపట్నంలో జరుగనున్నాయన్నారు.

సిఐటియు కోడుమూరు మహాసభలో మాట్లాడుతున్న పిఎస్.రాధాకృష్ణ

విధి విధానాలను ఏర్పాటు చేసుకొని పోరాటాలకు ముందుకు వెళ్తామని అన్నారు. మన రాష్ట్రంలో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జిపి.వీరన్న మండల ప్రధాన కార్య దర్శిగా గఫూర్‌మ్మియ్యా, ఉపాధ్యక్షులుగా సూలమ్మ, శ్రీదేవి లోకేశ్వరమ్మ, మారెప్ప, సహాయ కార్యదర్శి లుగా అరుణ, సువేద వెంకటస్వామి, సుంకన్నను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మొత్తం 30 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం , భవన నిర్మాణ, ఆటో, అమాలి తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

గఫూర్ మియ్యా, -జిపి.వీరన్న

ఉపాధ్యాయ శిక్షణ తరగతుల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మెగా డీఎస్సీ -2025 ఎంపికైన ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను శనివారం విద్యాశాఖ సంచాలకులు అబ్రహం కర్నూలు జిల్లా డిఇఒ శ్యామ్యూల్ పాల్, నంద్యాల డిఇఒ జనార్ధన రెడ్డి , సమగ్ర శిక్ష కుసుమలతో కలసి సందర్శించారు. శిక్షణా కేంద్రాలైన రాఘవేంద్ర బిఇడి కాలేజీ, శ్రీనివాస బిఎడ్ కాలేజీ, అమీలియో కాలేజ్ ఆఫ్ బిఎస్‌సి మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కేంద్రాలలో జరుగుతున్న డిఎస్‌సిలో ఎంపికైన అభ్యర్థుల ఇండక్షన్ ట్రైనింగ్ తరగతులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ వ్యవస్థను మార్చే శక్తులుగా ఉపాధ్యా యులు తయారవ్వాలని, సాంకేతి

శిక్షణా తరగతులను పరిశీలిస్తున్న అధికారులు

కతతో ముందుకు పోతున్న సమాజాన్ని మరింత ఆధునికతతో తయారు చేయాలని అన్నారు. గ్రామీణ పేద మధ్యతరగతి విద్యార్థులను ఈ పోటీ ప్రపంచంలో సగర్వంగా నిలబెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. తరగతి గదిలో విద్యార్థుల మనసెరిగి బోధించిన ఉపాధ్యా యులనే సమాజం గుర్తిస్తుందని అన్నారు.

పి కోటకొండ గ్రామ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని పి కోటకొండ గ్రామంలో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి, గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, ఆమె భర్త టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ ప్రసాద్ అన్నారు. శనివారం టిడిపి మండల ఉపాధ్యక్షులు మల్లేపల్లి రంగడు. ఆధ్వర్యంలో 18 వాహనాలలో ఆ గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలతో తరలి వెళ్లి వారిని కలిశారు. ఈ సందర్భంగా వైకుంఠం దంపతులను సన్మానించారు.

దేవరగట్టులో మరణించినవారి కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఆలూరు

దేవరగట్టు మాలవల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం కర్రల సమరంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కెపి. నారాయణస్వామి కోరారు. శనివారం జ్యోతిబసు భవన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దసరా సందర్భంగా దేవరగట్టులో భక్తి ముసుగులో కర్రల సమరం వల్ల ఇద్దరు ప్రాణాలు పోవడం బాధాకరమన్నారు. మరణించిన కుటుంబాలు దిక్కులేని వారయ్యారని, వందలాదిమంది గాయాలు కావడం జరిగిందని అన్నారు. దేవరగట్టులో మద్యం ఏరులై పారిందని , పోలీస్ యంత్రాంగం ,రెవెన్యూ అధికారులు కర్రలు నివారించడంలో విఫలమయ్యారని అన్నారు.సీసీ కెమెరాలు ఆధారంగా కర్రల సమరంలో దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. దేవరగట్టులో బన్నీ ఉత్సవం కర్రల సమరంలో మరణించిన ప్రతి కుటుంబానికి రూ.30 లక్షల నష్టపరిహారం, గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆలూరు ప్రాంతీయ నాయకులు కృష్ణ, షాకీర్,ఈరన్న, ఇబ్రహీం పాల్గొన్నారు.

మంత్రాలయంలో కిక్కిరిసిన యాత్రులకు

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో భక్తులతో కిక్కిరిసి పోవడంతో కోలాహలం నెలకొంది. శనివారం రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై దేశంలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆదేశాల మేరకు శ్రీమఠం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం భోజన సదుపాయం కల్పించారు.



విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

- రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ అబ్రహం

ప్రజాశక్తి - పాణ్యం

ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి విద్యార్థులలో నైతిక విలువల పెంపొందించాలని పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ అబ్రహం అన్నారు. శనివారం పాణ్యం మండలం విజయానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో నూతనంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోయే ఉపాధ్యాయులు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయ పాలన వంటివి నేర్పించాలని అన్నారు. ప్రభుత్వం విద్య ఆవశ్యకతను గుర్తించి మెగా డీఎస్సీ ద్వారా వేల మంది ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. పిల్లలకు చిన్నప్పటి నుండే సృజనాత్మకపై దృష్టి ఉంచి వారిని ప్రోత్సహించాలన్నారు. సరైన మార్గంలో వెళితే ఎంతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ప్రతి విషయాన్ని ఇష్టపడి చదివితే సులభంగా విజయం సాధించవచ్చని మీరు నిరూపించారని, ఉపాధ్యాయులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అడిగి ఎటువంటి లోపాలు రాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ జనార్ధన్ రెడ్డి, అలెస్కో కో ఆర్డినేటర్ ప్రసన్న కుమార్, మండల విద్యాశాఖ అధికారులు కోటయ్య, వెంకటేశ్వర రెడ్డి, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.


ట్రైనీ టీచర్స్‌కు సూచనలిస్తున్న జెడి అబ్రహాం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం

- ఆలయ అధ్యక్షులు దురుగడ్డ రవీంద్రాచారి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం అయ్యాయని అధ్యక్షులు దురుగడ్డ రవీంద్ర చారి అన్నారు. స్థానిక విశ్వరూప నగర్ కాళికామాత దేవాలయంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన పోలీసు, పురపాలక, రెవిన్యూ, విద్యుత్, మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ విజయవంతం

ప్రజాశక్తి - పాణ్యం

శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన జెబ్రోనిక్స్ – క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో 9 మంది విద్యార్థులు విజయవంతంగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం తమ విద్యార్థుల కృషి, ప్రతిభ, నిబద్ధతతో పాటు అధ్యాపకులు మరియు ప్లేస్మెంట్ విభాగం ఇచ్చిన ఎప్పటికప్పుడు మార్గదర్శకతకు నిదర్శనమన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జెబ్రోనిక్స్ సంస్థలో తమ విద్యార్థులు ఉద్యోగాలు పొందడం శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు గర్వకారణమన్నారు. టిపిఒ కె.కిశోర్ నాయుడు మాట్లాడుతూ 'ఈ విజయం తమ విద్యార్థులు, అధ్యాపకులు, ప్లేస్మెంట్ విభాగం సమిష్టి కృషి ఫలితమన్నారు. జెబ్రోనిక్స్‌లో ఉద్యోగాలు పొందిన 9 మంది విద్యార్థులను మృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి కృషిని కొనసాగిస్తామన్నారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు

వ్యక్తి అదశ్యం.. కేసు నమోదు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఎల్లా వత్తుల గ్రామానికి చెందిన వాడే వెంకటేశ్వర్లు (60) అదృశ్యమైనట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఆగస్టు 23వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో బజారుకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాలేదని అతని కుమారుడు రమణయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అప్రమత్తతే ఆరోగ్యానికి రక్ష : సిఐ, ఎస్ఐ

ప్రజాశక్తి - శిరివెళ్ల

పంట పొలాల్లో పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని, అప్రమత్తంగా ఉంటే ఆరోగ్యానికి, కుటుంబానికి రక్షగా ఉంటుందని శిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్‌లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై అధ్యక్షతన రైతులకు, వ్యవసాయ కూలీలకు, పెస్టిసైడ్ దుకాణం యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ రుద్రవరం, సిరివెళ్ల మండలాల పరిధిలో నిర్లక్ష్యంగా పంట పొలాలకు రసాయన మందులు పిచికారి చేసి ఇటీవల ఇద్దరు మృతి చెందారని పేర్కొన్నారు. పంట పొలాలకు రసాయనిక మందులను పిచికారి చేసే సమయంలో సరైన అవగాహన లేకపోతే అనర్థాలూ తప్పవని సూచించారు. జాగ్రత్తలు పాటించి మందులు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సిబ్బంది, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలీస్ అధికారులు

ఎస్పిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్‌ను శనివారం ఆయన కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రికి వీల్‌చైర్లు వితరణ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి, ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీ సౌజన్యంతో రెండు చక్రాల కుర్చీలు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరికి శనివారం వితరణగా అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాత ఆత్మకూరు సుదర్శనం శెట్టి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ మల్లీశ్వరి లయన్స్ క్లబ్ తరపున చక్రాల కుర్చీలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శస్త్ర చికిత్స విభాగాధిపతి డాక్టర్ జిలాని, ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీ ప్రతినిధి చంద్రమోహన్, లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు పాల్గొన్నారు.

వీల్ చైర్స్ అందజేస్తున్న దృశ్యం

చౌడేశ్వరి దేవస్థానం విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానానికి భీమవరానికి చెందిన దాట్ల నాగ వెంకట కృష్ణం రాజు, సతీమణి దాట్ల పార్వతి, వారి మనవళ్ళు క్రితిక్ వర్మ, రుద్విక్ వర్మ, కుటుంబ సభ్యులు రూ.25,116 విరాళాన్ని డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చకులకు శనివారం అందచేశారు.

7న ధర్నాను జయప్రదం చేయండి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి - గడివేముల

ఈ నెల 7న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు ఉపాధ్యాయులను కోరారు. శనివారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధర్నా కరపత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎం.ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్. బాలస్వామి, బి.రాంపుల్లారెడ్డి, మత్రునాయక్, రమణారెడ్డి, వినయ్ కుమార్, కళ్యాణ్, చిన్నయ్య, చంద్రావతి, పుష్పకుమారి, ప్రసన్నలక్ష్మి, ఆదిశేషమ్మ, లలిత, శ్రీలత, అనిల్, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

నిందితులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్ : చిత్తూరు జిల్లా పెద్దగుప్ప మండలం దేవలంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షపడేలా చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కేడం సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. శనివారం బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో మాల మహానాడు నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ ఎక్కడా పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి పసుపల బాల మద్దయ్య, జిల్లా అధ్యక్షులు చిన్న రాయుడు, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు కంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఆళ్లగడ్డను ఎవరూ ఊహించనంత రీతిలో అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గంలో 1244 మంది డ్రైవర్లకు రూ.1.92 కోట్లు

- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ అభివృద్ధికి ప్రజలందరూ సహకరిస్తే ఎవరూ ఊహించనంత రీతిలో అభివద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో అర్హులైన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం నుండి 15వేల రూపాయలు అందించే ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే అఖిలప్రియ ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు స్వయంగా ఆటోను నడిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్‌కి రూ.15 వేలు వారి అకౌంట్లో వేయడం చాలా సంతోషమన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 1244 మంది డ్రైవర్లకు రూ.1.96 కోట్లు జమ చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో 3 ఆటో స్టాండ్లు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ స్మితారెడ్డి, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్ మండల ప్రత్యేక అధికారులు నాయక్, సత్యనారాయణ , లీలావతి, హరి గోపాల్ , వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ , కౌన్సిలర్ హుస్సేన్ భాష , ఆటో యూనియన్ సంఘం అధ్యక్షులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆత్మహత్యాయత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-మంత్రాలయం

మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి సమీపంలో తుంగభద్ర నది పై ఉన్న బ్రిడ్జి పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని పుట్టి నిర్వాహకుల సహాయంతో తమ సిబ్బంది రక్షించినట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. శనివారం కర్నాటక రాష్ట్రం దావణగెరె పట్టణానికి చెందిన ఎస్.శంకర్ (38) సమస్యలతో సతమతమై జీవితం పై విరక్తి చెంది నదిలో దూకి ఆత్మహత్యకు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. డిగ్రీ వరకు చదువుకొని ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న అతనికి ఒక కొడుకు ఉన్నాడని, గత కొన్ని నెలల క్రితం తన భార్య గొడవపడి తన పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. అంతే కాకుండా తన తండ్రి కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులు ఎక్కువైనందున, అప్పులు కట్టలేక, భార్య కూడా గొడవపడి పుట్టింటికి వెళ్లిపోవడంతో శంకర్ చనిపోవాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం దావణగేరి టౌన్ నుండి మంత్రాలయం వచ్చినట్లు చెప్పారు. శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో మాధవరం సమీపంలో ఉన్న తుంగభద్ర నదిపై ఐరన్ బ్రిడ్జి మీద నుండి తుంగభద్రా నదిలోకి దూకగా చుట్టుపక్కల పొలాల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారని పేర్కొన్నారు. వెంటనే పోలీసులు వెళ్లి సదరు నదిలోకి దూకిన శంకర్‌ను జాలర్ల సహాయంతో తెప్ప ద్వారా నదిలోకి వెళ్ళి రక్షించి బంధువులకు సమాచారం అందించామని తెలిపారు. శంకర్ ప్రాణ రక్షణలో సహకరించిన హెడ్ కానిస్టేబుల్ గురుమూర్తి,కానిస్టేబుల్ వీరేష్ హోంగార్డ్ హనుమంతు, జాలర్లు జాలర్లు ఏలియా, మద్దిలేటి,శాంతలను ఎస్ఐ విజయ్ కుమార్ అభినందించారు.

కాపాడిన వ్యక్తితో పోలీసులు, స్థానకులు

పెండింగు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయాలి

ప్రజాశక్తి-మంత్రాలయం

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయాలని మంత్రాలయం ఫ్యాప్టో కమిటీ సభ్యులు డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గోరంట్ల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కమిటీ సభ్యులతో కలిసి ఈ నెల 7న ఉపాధ్యాయులు ఛలో విజయవాడ విజయవంతం చేయాలని కోరారు. ధర్నాకు సంభందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్యాప్టో కమిటీ సభ్యులు పాపన్న ,బసవరాజు, రామదాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్‌సి కమిటీలతో పాటు ఐ ఆర్ మధ్యంతర బృతిని ప్రకటించి డిఎలను విడుదల చేస్తామన్నారు. ఎన్నికల హామీని చాలా సందర్భాల్లో తెలిపారన్నారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. శివశంకర్, వీరేష్ రావు, రామకృష్ణ, హరిప్రసాద్, నాయక్, ఉమామహేశ్వరి, వరలక్ష్మి, సుజాత, సుభాషిని, యశోద, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన వాళ్లను జగనన్న గుర్తిస్తాడు

-కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మణి గాంధీ

ప్రజాశక్తి- కోడుమూరు

రాష్ట్రంలో జిల్లాలో వైసిపి కోసం కష్టపడిన వాళ్లని అధినేత వైఎస్.జగన్ గుర్తిస్తారని కోడుమూరు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా కోట్ల హర్షవర్ధన్ , సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా మణిగాంధీని నియమించినందుకు జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎలక్షన్లు ప్రతిష్టాత్మక తీసుకొని కోడుమూరు నియోజకవర్గంలో వైసిపి పార్టీ జెండాను రెపరెపలాడిస్తామన్నారు. కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ పూల బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి నాకు ఈ కారుకులైన కోఆర్డినేటర్ సజ్జలకు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి మోహన్ రెడ్డికి సమన్వయకర్త మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డికు హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వైసిపి అందరి సహకారంతో మరొకసారి కోడుమూరులో జెండా ఎగరేస్తామని మా పైన నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చారని ఆ నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మౌలాలి, చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ఆబెల్ ,మాజీ మార్కెట్ డైరెక్టర్ శేఖర్ నాయకులు అలీ,నాగరాజ్,శీను కృష్ణ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సేవ పథకం ద్వారా లబ్ధి

యువ నాయకులు కాకర్ల శాంతికుమార్

ప్రజాశక్తి -దేవనకొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవ పథకం ద్వారా ఆటో, ట్యాక్సీ, మాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో రూ.15,000 చొప్పున జమ చేయడం ఎంతో ప్రశంసనీయమని టిడిపి మండల యువ నాయకులు కాకర్ల శాంతి కుమార్ తెలిపారు. శనివారం దేవనకొండ బస్టాండ్ ఆవరణలో కూటమి అధినేతల చిత్రపటాలకు ఆటోడ్రైవర్లు, కూటమి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో లేకపోయినా, ఉచిత బస్సు పథకం కారణంగా జీవనోపాధి తగ్గిన డ్రైవర్లకు చేయూత ఇవ్వడం సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దకృథానికి నిదర్శనమన్నారు. అందులో భాగంగా దేవనకొండ మండలానికి చెందిన 145 మంది డ్రైవర్లకు కూడా లబ్ధి చేకూరిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్డింగ్ దస్తగిరి, బిఆర్ రంగస్వామి, కోడుమూరు శ్రీను, అచ్చుగట్ల చందు, సంపత్, జి.మదన్న, వెంకటేష్, మల్లికార్జున, కాటికి నాగరాజు, జనసేన నాయకులు చంటి బాబు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఇంచార్జి రేఖగౌడ్ కు శుభాకాంక్షలు

- మండల అధ్యక్షులు ఎల్లప్ప

ప్రజాశక్తి-నందవరం

జనసేన ఇన్చార్జి రేఖగౌడ్ కు నందవరం మండలం జనసేన అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలుగా ఆమె ఎన్నికయ్యారు.శనివారం ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎల్లప్ప విలేకరులతో మాట్లాడారు. జనసేన పార్టీ ఏర్పడినప్పుడు నుండి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ఆమె విశేషమైన కృషి చేశారని తెలిపారు. ఆమె చేసిన కృషిని గుర్తించి నేడు పవిత్ర దేవాలయంకు సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఆమె రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.బోర్డు సభ్యురాలుగా నియమించడంతో తమ పార్టీకి మరింత బాధ్యత పెరిగిందని,శ్రీశైలం దేవస్థానం అభివద్ధిలోనూ, తాలూకు స్థాయిలో పార్టీ అభివద్ధి కూడా మరింత కషి చేయాలని కోరారు.జన సైనికులు గడ్డం చంద్ర,అంజి,బంగారి,ఇర్ఫాన్, నరసింహులు పాల్గొన్నారు.



6న కలెక్టరేట్లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల6 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూల్ నగరం, మమత నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ వన్నూరు విజయ్ కుమార్ సెల్ ఫోను పోగొట్టుకున్న బాధితులకు ఫోన్ అందజేసి తన నిజాయితీని చాటుకున్న ఘటన శనివారం కర్నూల్ నగరంలో చర్చనీయాంశమైంది. కర్నూలు నగరంలోని రామలింగేశ్వర నగర్ కు చెందిన దంపతులు కొమ్మిరెడ్డి ప్రవీణ్ కుమార్, కృష్ణవేణిలు శనివారం సాయంత్రం స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ సర్కిల్ నుంచి రామలింగేశ్వర నగర్ లోని తమ స్వగృహానికి తమ పాపతో కలిసి వెళ్లేందుకు ఆటోను బాడుగకు మాట్లాడుకున్నారు. పాపను నిద్రపుచ్చే పనిలో నిమగ్నమై సెల్ ఫోన్ను ఆటోలోనే జారవిడుచుకున్నారు. ఇంటికి చేరుకోగానే యదాలాపంగా ఆటోదిగి ఇంటికి వెళ్ళిపోయారు. తీరా సెల్ ఫోను కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అదే ఆటోలో ప్రయాణిస్తున్న ఇ.తాండ్రపాడు కు చెందిన మరో ప్రయాణికురాలు సెల్ ఫోను గుర్తించి ఆటో డ్రైవర్‌కు విషయం చెప్పగా ఫోను స్క్రీన్ పై ఉన్న పాప ఫోటో ఆధారంగా అది బాధితుల ఫోన్ గా గుర్తించాడు. ఇంతలోనే బాధితుల నుండి అదే ఫోన్ కు కాల్ రావడంతో ఫోన్ ఎత్తి సెల్ ఫోన్ తన దగ్గర ఉందని చెప్పి ఫోన్ను స్వయంగా ఇంటికి తెచ్చి సెల్ఫోన్ కోల్పోయిన బాధితులకు అందజేశారు. సుమారు రూ.20 విలువైన సాంసంగ్ ఎఫ్ 56 సెల్ ఫోనును తిరిగి తమ చేతికి అందజేయడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ నిజాయితీని మెచ్చుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

కష్టపడిన వాళ్లకి జగనన్న గుర్తిస్తాడు

-కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మణి గాంధీ

ప్రజాశక్తి- కోడుమూరు

రాష్ట్రంలో జిల్లాలో వైసిపి కోసం కష్టపడిన వాళ్లని అధినేత వైఎస్.జగన్ గుర్తిస్తారని కోడుమూరు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా కోట్ల హర్షవర్ధన్ , సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా మణిగాంధీని నియమించినందుకు జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎలక్షన్లు ప్రతిష్టాత్మక తీసుకొని కోడుమూరు నియోజకవర్గంలో వైసిపి పార్టీ జెండాను రెపరెపలాడిస్తామన్నారు. కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ పూల బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి నాకు ఈ కారుకులైన కోఆర్డినేటర్ సజ్జలకు జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి మోహన్ రెడ్డికి సమన్వయకర్త మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డికు హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వైసిపి అందరి సహకారంతో మరొకసారి కోడుమూరులో జెండా ఎగరేస్తామని మా పైన నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చారని ఆ నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని ఆయన అన్నారు. జడ్‌పిటిసి మౌలాలి, చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

రాయలసీమ రేంజ్ డిఐజి, ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రోడ్డు ప్రమాదాల నియంత్రణని లక్ష్యమని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ అన్నారు. ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు వారు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైకులు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.